ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 18.05.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ఐదు దేశాల పర్యటనలో భాగంగా స్వీడన్ లో పర్యటన ముగించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు నార్వే చేరుకున్నారు.
2. కేరళలో విడి. సతీషన్ నేతృత్వంలోని మంత్రివర్గం ఈరోజు ప్రమాణ స్వీకారం చేసింది.
3. కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా ఈ రోజు ఛత్తీస్ గఢ్ లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తున్నారు.
4. ఐపీఎల్ క్రికెట్ లో ఈరోజు జరగబోయే మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు తలపడనున్నాయి.

------------------------------

**PM-EUROPEAN ROUND TABLE**

ప్రస్తుతం పెట్టుబడులు, ఆవిష్కరణలు తయారీ రంగాలకు ప్రపంచంలోనే అత్యంత ఆకర్షణీయమైన గమ్యస్థానాలలో ఒకటిగా భారతదేశం నిలిచిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. తన రెండు రోజుల స్వీడన్ పర్యటనలో భాగంగా గోథెన్‌బర్గ్‌లో జరిగిన యూరోపియన్ రౌండ్ టేబుల్ ఫర్ ఇండస్ట్రీ (ఈఆర్‌టి) సమావేశాన్ని ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. దేశంలో అన్ని కంపెనీలకు అపారమైన అవకాశాలు ఉన్నాయని నొక్కిచెప్పిన ప్రధాని, రాబోయే సంవత్సరాల్లో భారతదేశ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులలో భాగస్వాములు కావడానికి వీలుగా ఒక వ్యవస్థాగత యంత్రాంగంతో సహా వివిధ చర్యలను అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. గత 12 ఏళ్లుగా సంస్కరణలు, పనితీరు పరివర్తన (రిఫార్మ్, పెర్ఫార్మ్ అండ్ ట్రాన్స్‌ఫార్మ్) అనే ప్రాథమిక మంత్రంతో భారతదేశం ముందుకు సాగుతోందని పీఎం మోదీ హైలైట్ చేశారు. భారతదేశపు "సంస్కరణల ఎక్స్‌ప్రెస్" పూర్తి వేగంతో దూసుకుపోతోందని స్పష్టం చేస్తూ, తయారీ రంగం, గ్రీన్ హైడ్రోజన్ మిషన్, స్వచ్ఛమైన ఇంధనం ఇతర రంగాలలో తమ ఉనికిని

పెంచుకోవాలని ఆయన స్వీడన్ కంపెనీలను కోరారు. టెలికాం డిజిటల్ మౌలిక సదుపాయాలతో కూడిన ఐదు ప్రధాన రంగాలలో ఉన్న సామర్థ్యాన్ని ప్రస్తావిస్తూ, ఇవి భారతదేశాన్ని గ్లోబల్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఆర్ అండ్ డి) హబ్‌గా మార్చడంలో సహాయపడతాయని ప్రధానమంత్రి పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్స్, డీప్ టెక్ మ్యానుఫ్యాక్చరింగ్, ఏఐ, గ్రీన్ ఎనర్జీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, మొబిలిటీ, అర్బన్ ట్రాన్స్‌ఫార్మేషన్, హెల్త్‌కేర్ లైఫ్ సైన్సెస్ వంటి ఇతర రంగాలలో కూడా పరస్పర సహకారాన్ని ప్రధాని కోరారు. సాంకేతిక ఆవిష్కరణల తదుపరి తరంగాన్ని భారతదేశంలోనే ఉమ్మడిగా రూపొందించాలని ఆయన పిలుపునిచ్చారు.

## S/B – PM MODI

తన ప్రసంగంలో, భారత్-ఈయూ సంబంధాలలో పెరుగుతున్న వేగాన్ని, ముఖ్యంగా చారిత్రాత్మక భారత్-ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) చర్చలు విజయవంతంగా ముగియడాన్ని మోదీ స్వాగతించారు. ఇండియా-మిడిల్ ఈస్ట్-యూరప్ ఎకనామిక్ కారిడార్ (ఐఎమ్ఇసి) వంటి కనెక్టివిటీ ప్రాజెక్టులు భారత్-యూరప్ వ్యాపార భాగస్వామ్యానికి కొత్త విలువను చేకూరుస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో స్వీడన్ ప్రధానమంత్రి ఉల్ఫ్ క్రిస్టెర్సన్, యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లేయన్, సీనియర్ యూరోపియన్ పారిశ్రామిక నాయకులు, అలాగే ప్రముఖ యూరోపియన్ భారతీయ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రధాని మోదీ, స్వీడన్ క్రౌన్ ప్రిన్సెస్ విక్టోరియా ప్రధానమంత్రి క్రిస్టెర్సన్‌లతో కలిసి ఎంపిక చేసిన స్వీడన్ కంపెనీల సీఈఓలతో కూడా ముఖాముఖి చర్చలు జరిపారు. నిన్న రాత్రి, ప్రధానమంత్రి మోదీ తన స్వీడన్ సహచరుడు ఉల్ఫ్ క్రిస్టెర్సన్‌తో గోథెన్‌బర్గ్‌లో చర్చలు జరిపారు, ఇందులో భాగంగా ద్వైపాక్షిక సంబంధాలను 'వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయికి పెంచడానికి అంగీకరించారు, ఇది ఇరు దేశాల బంధంలో ఒక ప్రధాన మైలురాయిగా నిలిచింది. ఈ పర్యటనలో, ద్వైపాక్షిక సంబంధాలకు చేసిన విశిష్ట కృషికి ఆయన దూరదృష్టితో కూడిన leadershipకు గుర్తింపుగా పీఎం మోదీకి స్వీడన్ అత్యున్నత పురస్కారమైన 'రాయల్ ఆర్డర్ ఆఫ్ ది పోలార్ స్టార్, డిగ్రీ కమాండర్ గ్రాండ్ క్రాస్' అవార్డును అందజేశారు. ఒక ప్రభుత్వ అధినేతకు ఇవ్వగల అత్యున్నత పురస్కారం ఇది,

కాగా ప్రధాని మోదీకి ఇది 31వ అంతర్జాతీయ గౌరవం. ఐదు దేశాల పర్యటనలో భాగంగా నెదర్లాండ్స్ పర్యటన ముగించుకుని, మూడవ విడతగా మోదీ నిన్న గోథెన్‌బర్గ్ చేరుకున్నారు.

**NSD**

------------------------

**PM - NORWAY VISIT**

తన పర్యటనలో నాల్గవ విడతగా, ప్రధానమంత్రి ఈరోజు నార్వే చేరుకుని అక్కడ జరిగే 3వ భారత్-నార్డిక్ సభలో ద్వైపాక్షిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ప్రధానమంత్రి మోదీ నార్వేలో పర్యటించడం ఇదే మొదటిసారి, అలాగే ఒక భారతీయ ప్రధానమంత్రి నార్వేలో పర్యటించడం 43 ఏళ్లలో ఇదే తొలిసారి కావడం విశేషం. మోదీ అక్కడ రాజు హెరాల్డ్ V రాణి సోన్యా లను మర్యాదపూర్వకంగా కలుసుకుంటారు, అలాగే నార్వే ప్రధానమంత్రి జోనాస్ గహర్ స్టోరెతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. 3వ భారత్-నార్డిక్ సభ రేపు జరగనుంది. ఈ సదస్సులో మోదీతో పాటు నార్వే ప్రధానమంత్రి డెన్మార్క్ ప్రధానమంత్రి ఫిన్లాండ్ ప్రధానమంత్రి ఐస్‌లాండ్ ప్రధానమంత్రి స్వీడన్ ప్రధానమంత్రి పాల్గొంటారు.

**NSD**

------------------------

**FUR REV RAJNATH- VISIT**

కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు వియత్నాం, దక్షిణ కొరియా దేశాల రెండు దేశాల పర్యటన నిమిత్తం బయలుదేరి వెళ్లారు. ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో రక్షణ మంత్రి స్పందిస్తూ.. ద్వైపాక్షిక సంబంధాల పరిధిని మరింత విస్తరించడం కోసం ఈ రెండు ఆసియా దేశాలలో పర్యటించడానికి తాను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పర్యటనలో వ్యూహాత్మక సైనిక సహకారాన్ని పెంపొందించడం, రక్షణ పారిశ్రామిక భాగస్వామ్యాలను బలోపేతం చేయడం, సముద్ర ఆధారిత సహకారాన్ని పెంచడం  ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వాలను పెంపొందించడంపైనే ప్రధానంగా దృష్టి సారించనున్నట్లు ఆయన చెప్పారు.

**NSD**

------------------------

**NADDA- SWITZERLAND**

కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా 79వ ప్రపంచ ఆరోగ్య సభ వరల్డ్ హెల్త్ అసెంబ్లీలో పాల్గొనడానికి స్విట్జర్లాండ్ చేరుకున్నారు. 6 రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమం ఈరోజు జెనెవాలో ప్రారంభం కానుంది. ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో నడ్డా మాట్లాడుతూ, ఈ సంవత్సరం ఇతివృత్తం 'గ్లోబల్ హెల్త్‌ను పునర్నిర్మించడం ఒక ఉమ్మడి బాధ్యత' అని చెప్పారు.

**NSD**

**------------------------**

**KERALAM NEW MINISTERY**

కేరళలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి. డి. సతీశన్ నేతృత్వంలోని కొత్త యుడిఎఫ్ (UDF) మంత్రివర్గం ఈరోజు తిరువనంతపురంలో ప్రమాణ స్వీకారం చేసింది. గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ కొత్త మంత్రులచే ప్రమాణ స్వీకారం చేయించారు. మాజీ ప్రతిపక్ష నాయకుడు మాజీ కేపీసీసీ అధ్యక్షుడు రమేష్ చెన్నితాల, ప్రస్తుత కేపీసీసీ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్, మాజీ కేపీసీసీ అధ్యక్షుడు కె. మురళీధరన్, ఐయూఎమ్ఎల్ (IUML) నాయకుడు పి. కె. కున్హాలికుట్టి తదితరులు ఈ కొత్త మంత్రివర్గంలోని సీనియర్ నాయకులలో ఉన్నారు.

**S/B – VD SATHISHAN**

తిరువనంతపురంలో 21 మంది సభ్యుల మంత్రివర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం కొనసాగుతోంది.

**NSD**

**------------------------**

**AMIT SHAH-CHHATISGARH VISIT**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు రాయ్‌పూర్‌లో 400 నెక్స్ట్ జనరేషన్ (నెక్స్ట్ జెన్) 'డయల్ 112' వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయ్, రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ రమన్ సింగ్, ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ కూడా పాల్గొన్నారు. ఇప్పటివరకు ఈ 'డయల్ 112' సేవలు ఛత్తీస్‌గఢ్‌లోని 16 జిల్లాల్లో మాత్రమే అందుబాటులో ఉండగా, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఈ సేవలను అన్ని 33 జిల్లాలకు విస్తరించింది. ఈ కార్యక్రమం అనంతరం షా బస్తర్‌కు పయనమయ్యారు, అక్కడ నేతనార్

గ్రామంలోని సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సిఆర్‌పిఎఫ్) క్యాంప్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రజా సేవా కేంద్రాన్ని ఆయన ప్రారంభిస్తారు. మారుమూల ప్రాంతాల్లో నివసించే ప్రజలు ప్రభుత్వ డిజిటల్ సేవలను సులభంగా యాక్సెస్ చేయడానికి ఈ కేంద్రం ఎంతగానో దోహదపడుతుంది. ఈరోజు సాయంత్రం షా జగదల్‌పూర్ చేరుకుని అమర్ వాటికలో అమరవీరులకు నివాళులర్పిస్తారు. మధ్యాహ్నం జగదల్‌పూర్‌లోని బాదల్ అకాడమీలో అమరవీరుల కుటుంబ సభ్యులు, భద్రతా సిబ్బంది, నక్సల్ హింస బాధితులు వివిధ స్థానిక వర్గాల ప్రతినిధులతో ఆయన ముఖాముఖిగా మాట్లాడతారు. సాయంత్రం ఆయన 'బస్తర్ కే సంగ్' జానపద సాంస్కృతిక కార్యక్రమంలో కూడా పాల్గొంటారు. కేంద్ర హోంమంత్రి అధ్యక్షతన రేపు జగదల్‌పూర్‌లో 26వ సెంట్రల్ జోనల్ కౌన్సిల్ (కేంద్ర ప్రాంతీయ మండలి) సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు.

**NSD**

------------------------

**EC - BIENNIAL ELECTION**

మహారాష్ట్ర శాసనమండలి (ఎమ్మెల్సీ) కి సంబంధించిన 16 స్థానాల ద్వివార్షిక ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం ప్రకటించింది. కమిషన్ తెలిపిన వివరాల ప్రకారం, ఈ నెల 25వ తేదీన నోటిఫికేషన్ విడుదల కానుండగా, జూన్ 18వ తేదీన పోలింగ్ నిర్వహించబడుతుంది. అనంతరం జూన్ 22వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఈ ఎన్నికల ప్రకటనతో సంబంధిత నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్) తక్షణమే అమలులోకి వచ్చింది.

**NSD**

------------------------

**EVE IMD WEATHER**

ఈ నెల 26వ తేదీన కేరళంలో నైరుతి రుతుపవనాలు ప్రారంభమయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) తెలిపింది. దీనికి నాలుగు రోజులు అటూ ఇటూగా ఋతుపవనాలు వస్తాయని, రాబోయే రెండు నుండి మూడు రోజుల్లో ఆగ్నేయ అరేబియా

సముద్రం, నైరుతి  ఆగ్నేయ బంగాళాఖాతంలోని మరికొన్ని ప్రాంతాలు, అండమాన్ దీవులు అండమాన్ సముద్రంలోని మిగిలిన ప్రాంతాలు, అలాగే తూర్పు మధ్య బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలలో నైరుతి రుతుపవనాలు మరింత ముందుకు సాగడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని ఐఎండి పేర్కొంది.

**NSD**

**------------------------**

**SL-LTTE CONCLICT**

లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం (ఎల్టీటీఈ)తో శ్రీలంక సాగించిన పోరాటం ముగిసి పదిహేడేళ్లు పూర్తయిన సందర్భంగా, దాదాపు మూడు దశాబ్దాల పాటు సాగిన ఈ అంతర్యుద్ధ ముగింపును స్మరించుకుంటూ ద్వీపదేశం అంతటా సంస్మరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉత్తర శ్రీలంకలోని నందికాదల్ కలపు (లగూన్) ప్రాంతంలో ఎల్టీటీఈ అధినేత వేలుపిళ్ళై ప్రభాకరన్ మరణించిన తర్వాత, 2009 మే 18న ఎల్టీటీఈపై సైనిక చర్య ముగిసినట్లు శ్రీలంక అధికారులు గుర్తించారు. కొలంబోలోని సెంట్రల్ బ్యాంక్, కటునాయకేలోని అంతర్జాతీయ విమానాశ్రయం వంటి పౌర, ఆర్థిక  మతపరమైన లక్ష్యాలపై జరిగిన వరుస దాడులకు ఎల్టీటీఈ బాధ్యత వహించిన సంగతి తెలిసిందే. అధ్యక్షుడు అనూర కుమార దిసానాయకే ఆధ్వర్యంలో రేపు బత్తరముల్లాలో జాతీయ విజయ దినోత్సవ (నేషనల్ విక్టరీ డే) సంస్మరణ కార్యక్రమం జరగనుంది. ఈ పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన భద్రతా సిబ్బంది కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

**NSD**

**------------------------**

**CRICKET IPL**

ఐపీఎల్ క్రికెట్‌లో నిన్న రాత్రి ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌పై ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించి ఢిల్లీ క్యాపిటల్స్ తమ ప్లేఆఫ్ ఆశలను సజీవంగా ఉంచుకుంది. నిన్న జరిగిన మరో మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ధర్మశాలలో పంజాబ్ కింగ్స్‌ను 23 పరుగుల తేడాతో ఓడించింది. ఈరోజు జరగబోయే మ్యాచ్‌లో చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్,

సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్ రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది.

**NSD**

-----------------------

**PM-EUROPEAN ROUND TABLE**

Prime Minister Narendra Modi has said, India today represents one of the world's most attractive destinations for investment, innovation and manufacturing. Mr Modi was addressing the European Round Table for Industry (ERT) at Gothenburg during his two-day visit to Sweden. He stressed that there are opportunities for all companies in the country and assured that various steps, including an institutional system, can be put in place for them to be part of India's flagship projects in the coming years. Prime Minister Modi highlighted that India has been working on the basic mantra of reforms, performance, and transformation in the past 12 years. He asserted that India's "reform express" is going at full speed and asked Swedish companies to enhance their presence in manufacturing, green hydrogen mission, clean energy and other sectors. Prime Minister Modi highlighted the potential in five broad areas, including telecom and digital infrastructure, and said they can help in making India a global research and development hub. Electronics, deep tech manufacturing, AI, green energy, infrastructure, mobility, urban transformation, healthcare and life science are among the other areas where the Prime Minister sought collaboration. He said, the next wave of technology innovation should be co-created in India. In his address, Mr Modi welcomed the growing momentum in India-EU relations, including the successful conclusion of negotiations of the landmark India-EU Free Trade Agreement. He also noted that connectivity projects such as the India-Middle East-Europe Economic Corridor (IMEC) add new value to the India-Europe business partnership. Prime Minister of Sweden

Ulf
Kristersson, President of the European Commission Ursula von der Leyen, senior
European industry leaders, and representatives from leading European and Indian
companies also participated in the roundtable. Prime Ministrer Modi, along with
Crown Princess Victoria of Sweden and Prime Minister Kristersson, also interacted with select Swedish CEOs. Last night, Prime Minister Modi held talks with his Swedish counterpart Ulf Kristersson in Gothenburg and agreed to
elevate the bilateral ties to a Strategic Partnership, marking a major milestone in the relationship. During his visit, Prime Minister Modi was awarded Sweden's highest honour, the 'Royal Order of the Polar Star, Degree
Commander Grand Cross,' in recognition of his exceptional contributions to bilateral ties and his visionary leadership. The award is the highest distinction that can be given to a Head of Government. This is Prime Minister
Modi's 31st international honour. Mr Modi reached Gothenburg yesterday on the third
leg of his five-nation tour after concluding his visit to the Netherlands. <><><>

**NEELAM DP-I 18.05.2026**

**EC - BIENNIAL ELECTION**

The Election Commission has announced the schedule for the biennial elections to 16 seats of the Maharashtra Legislative Council (MLC). According to the Commission, the notification will be issued on the 25th of this month and the polling will be held on 18th of June. The counting of votes will take place on 22nd of June. The Model Code of Conduct has come into force with immediate effect in the concerned Constituencies.

**<><>DIPENDRA/1012**

**NADDA- SWITZERLAND**

Union Minister for Health and Family Welfare Jagat Prakash Nadda has arrived in Switzerland to participate in the 79th World Health Assembly. The 6-day event will begin today in Geneva. In a social media post, Mr

Nadda said that this year's theme - Reshaping Global Health: A Shared Responsibility, highlights the importance of collective action in addressing global health challenges. He said, the Assembly will bring together Health Ministers, dignitaries and public health experts from more than 165 countries, reaffirming the shared global commitment towards building stronger, more inclusive and resilient healthcare systems.

**NEELAM:: KAMINI DP-I 18.05.2026**

**KERALAM NEW MINISTERY**

In Keralam, the new UDF Ministry headed by senior Congress leader V. D. Satheesan was sworn in today at Thiruvananthapuram. Governor Rajendra Vishwanath Arlekar administered the oath to the new ministers. Former Opposition Leader and former KPCC president Ramesh Chennithala, present KPCC president Sunny Joseph, former KPCC president K. Muraleedharan, and IUML leader P. K. Kunhalikutty are among the senior leaders in the new ministry. Swearing in ceremony of the 21 member ministry is continuing at Thiruvananthapuram.

**<><><>**

**Smithy M Palluruthy/Thiruvanntjapuram/MAIL/1043 HRS**

**NEELAM DP-I 18.05.2026**

**REV RAJNATH- VISIT**

Defence Minister Rajnath Singh will be on a two-nation visit to Vietnam and South Korea from today. In a social media post, the Minister said that he is looking forward to visiting the two Asian nations to further expand the scope of bilateral engagement. He said, the focus will be on deepening strategic military cooperation, strengthening defence industrial partnerships, boosting maritime collaboration and promoting peace and stability in the Indo-Pacific region.

During his visit to Vietnam, Rajnath Singh will hold bilateral talks with the Minister of National Defence of Vietnam, General Phan Van Giang. Mr Singh's visit also coincides with the 136th birth anniversary of former President of Vietnam Ho Chi Minh, on 19th May. In South Korea, the Defence Minister will hold bilateral talks with the Minister of National Defence of South Korea, Ahn Gyu-back. The Ministers will review defence cooperation between the two countries and explore new initiatives to

further strengthen bilateral engagements. They will also exchange views on regional and global issues of shared interest.

**<><>DIPENDRA/AMAN/1050**

**NEELAM:: KAMINI DP-II 18.05.2026**
**SL-LTTE CONCLICT**

Seventeen years after Sri Lanka brought an end to the conflict with the Liberation Tigers of Tamil Eelam (LTTE), commemorations are being held across the island to mark the conclusion of the nearly three-decade-long civil conflict. Sri Lankan authorities marked May 18, 2009, as the day the military campaign against the LTTE concluded following the death of LTTE leader Velupillai Prabhakaran in the Nandikadal lagoon area in northern Sri Lanka.

The LTTE has been held responsible for a series of attacks on civilian, economic and religious targets, including the Central Bank in Colombo and the international airport at Katunayake. A National Victory Day commemoration is scheduled to be held in Battaramulla tomorrow under the patronage of President Anura Kumara Dissanayake, with participation of families of security personnel who lost their lives during the conflict.

**<><><>**

**Ahmed Muyeen Farooqi/Colombo/MAIL/1101 HRS**

**NEELAM:: KAMINI DP-I 18.05.2026**
**AMIT SHAH-CHHATISGARH VISIT**

Union Home Minister Amit Shah today flagged off 400 Next Gen Dial 112 vehicles in Raipur. Chief Minister Vishnu Deo Sai, State Assembly Speaker Raman Singh and Deputy Chief Minister Vijay Sharma were also present on the occasion. So far, the Dial 112 service was available in only 16 districts of Chhattisgarh. The state government has now expanded the service to all 33 districts.

After the programme, Mr Shah left for Bastar, where he will inaugurate a public service centre set up at the Central Reserve Police Force camp premises in Netanar village. The centre will help people living in remote areas access government and digital services easily.

Later today, Mr Shah will reach Jagdalpur and pay tributes to martyrs at Amar Vatika. In the afternoon, he will interact with the family members of martyrs, security personnel, people affected by Naxal violence and representatives of various local communities at Badal Academy in

Jagdalpur. In the evening, he will also attend the 'Bastar Ke Sang' folk cultural programme. The 26th meeting of the Central Zonal Council will be held in Jagdalpur tomorrow under the chairmanship of Union Home Minister. Chief Ministers of Chhattisgarh, Madhya Pradesh, Uttar Pradesh and Uttarakhand will attend the meeting.

**<><><>**

**VIKALP SHUKLA/RAIPUR/MAIL/1148 HRS**

**EVE IMD WEATHER**

The India Meteorological Department (IMD) has said that the Southwest Monsoon is likely to set in over Keralam on 26th of this month with a model error of plus or minus four days. IMD said, conditions are favourable for further advance of southwest monsoon into some more parts of southeast Arabian Sea, southwest and southeast Bay of Bengal, remaining parts of Andaman Islands and Andaman Sea, and some parts of east central Bay of Bengal during the next two to three days.

IMD has forecast Heat Wave to Severe Heat Wave conditions over West Uttar Pradesh for tomorrow. Similar weather conditions are also expected over Delhi, Haryana, Chandigarh, Madhya Pradesh, Punjab, Rajasthan, Telangana and Vidarbha during the next two days. Meanwhile warm night conditions have been predicted for West Rajasthan for tomorrow. According to the Met Department a gradual rise in maximum temperatures by three to five degrees Celsius is expected over many parts of Northwest India during the next three to four days. The Weather Agency has also issued an orange colour warning for thunderstorms accompanied by hailstorm over Karnataka tomorrow. Thunderstorms accompanied by lightning and gusty winds are also expected over Chhattisgarh, West Bengal, Jharkhand, Lakshadweep, Madhya Maharashtra, Odisha and Andhra Pradesh tomorrow. IMD further predicted heavy rainfall over Andaman and Nicobar Islands, Kerala, Mahe, Tamil Nadu, Puducherry, Karaikal and parts of North East India during the next two days. <><><>

**CRICKET IPL**: In IPL Cricket, Delhi Capitals kept their playoff hopes alive with a thrilling five-wicket win over Rajasthan Royals at the Arun Jaitley Stadium in Delhi last night. In another match of the day, Royal

Challengers Bengaluru became the first team to qualify for the playoffs beating Punjab Kings by 23 runs in Dharamsala.. In today's fixture, Chennai Super Kings wil face Sunrisers Hyderabad at MA Chidambaram Stadium in Chennai. The match will start at 7:30 PM.